క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న శ్రీనివాసాచారి

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన వాస్తు రంగంలో డాక్టరేట్ అందుకున్న పదిరావూరి శ్రీనివాసాచారి రూ.50,116 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి మల్లారెడ్డి, జాలె రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, మిట్టకంటి వెంకటరెడ్డి, సురేందర్‌రెడ్డి, కమటం నరేష్, సత్యనారాయణ, పర్వత నరేష్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

లాభాల వాటా అందజేయాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మణుగూరు టౌన్: మణుగూరు ఏరియాలోని కేసీహెచ్‌పీ పరిధిలో పనిచేస్తున్న హిందుస్థాన్ ఓవర్సీస్ క్రెడ్ క్రషర్స్ వద్ద పనిచేస్తున్న కార్మికులకు కంపెనీ ప్రకటించిన లాభాల వాటా అందజేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీజీఎం(ఈఅండ్‌ఎం) మదన్ నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ సంఘం కార్యదర్శి ఆదర్ల సురేందర్ మాట్లాడుతూ... లాభాల వాటా రూ.5 వేలను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించలేదన్నారు. కమిటీ మెంబర్ ఆవుల నాగరాజు, ఫిట్ సెక్రటరీ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, నాయకులు అవినాష్, రాము, భద్రయ్య ఉన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మణుగూరు రూరల్: ఈ నెల 25 నుంచి నాలుగు రోజుల పాటు సంగారెడ్డిలో జరగబోయే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను శనివారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభల్లో ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. నాయకులు రాములు, నాగమణి, గౌరిశంకర్ పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోండి

మణుగూరు రూరల్: కొత్త రేషన్‌కార్డుల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 16 నుంచి 20 వరకు వెరిఫికేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల జిరాక్సులను జతచేసి అందజేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలించి రేషన్‌కార్డుల మంజూరుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

అర్హులందరికీ పథకాలు

ములకలపల్లి: అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వే చేపడుతోందని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేశ్ అన్నారు. జగన్నాథపురం జీపీ పరిధిలోని గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేషన్‌కార్డుల మంజూరుకు జీపీ పరిధిలో 169 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, గ్రామసభల్లో రేషన్‌కార్డుల లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. జీపీ కార్యదర్శి ఇబ్రహీం, సూపర్‌వైజర్ సురేశ్, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం తదితరులు ఉన్నారు.

సొగసు వన్‌గ్రామ్ పెరిగేలా..

స్వర్ణాభరణాలపై మహిళలు మనసు పారేసుకుంటారు. ఫంక్షన్లకు వెళ్లేప్పుడు ఆకర్షణీయంగా నగలు ధరిస్తుంటారు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. వన్‌గ్రామ్ గోల్డ్ ఆభరణాలు (గిల్ట్ నగలు) సైతం అతివలు ఇష్టపడుతున్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా తీర్చిదిద్దిన కవరింగ్ ఆభరణాలను వేసుకుని మురిసిపోతున్నారు. ముఖ్యంగా పాత కాలం డిజైన్ల వైపు ఎక్కువ మంది మొగ్గుచూపుతుండగా ఆకట్టుకునే నగలను నిర్వాహకులు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.


అమ్మకానికి సిద్ధంగా ఉన్న వన్‌గ్రామ్ గోల్డ్ ఆభరణాలు

ఇమిటేషన్ నగలపై మహిళల ఆసక్తి

- అందంతోపాటు రక్షణ
- పాత డిజైన్లకే కొత్త హంగులతో..
- వేడుకల్లో పాతకాలం డిజైన్లకే మొగ్గు

సండే స్పెషల్

భద్రాచలంఅర్బన్: రూ.లక్షలు పోసి బంగారం కొనలేని సామాన్య, మధ్యతరగతి మహిళలు వన్‌గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకుంటున్నారు. బంగారానికి ఏమాత్రం తీసిపోకుండా బంగారు పూత ఆభరణాల దుకాణాలు ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి. అందులో మహిళలకు అవసరమైన అనేక రకాల డిజైన్లలో ఆభరణాలు అందుబాటులో ఉంచారు. వాటితో వేడుకల్లో బంగారు నగలు ధరించే వారికేమీ తీసిపోకుండా ఉండేలా ఎక్కువ శాతం మహిళలు గిల్ట్ నగలు వేసుకుంటున్నారు.

కట్టిపడేస్తున్న డిజైన్లు

లేటెస్ట్ ఫ్యాషన్‌తో రోల్డ్‌గోల్డ్ ఆభరణాలు మార్కెట్లో మోడ్రన్ డిజైన్లు కట్టిపడేస్తున్నాయి. వండి, వడ్డాణాలు, పాపిటబిళ్ల, నెక్లెస్, టెంపుల్ డిజైన్లు, సీజెడ్స్, గాజులు, స్టోన్ బ్యాంగిల్స్, ముత్యాలపేర్లు, జడబిళ్లలు, మాటీలు, కంకణాలు, చెంపసవరాలు, బ్రాస్లెట్లు, పార్టీవేర్ బ్యాంగిల్స్ ఉన్నాయి. ఇందులో సాధారణ ఆభరణాలతోపాటు ఒక్క గ్రాం గోల్డ్ నగలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఫ్యాషన్‌కు అనుగుణంగా వేలాది రకాల్లో డిజైన్లలో గిల్ట్‌నగలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి.

జోరుగా వ్యాపారం..

మహిళలు ఇమిటేషన్ నగలు కోరుతుండటంతో షాపుల్లో వ్యాపారం జోరుగా సాగుతోంది. అసలు బంగారాన్ని మరిపిస్తూ తయారైన ఈ నగలు అందంగా ఉండటమే కాకుండా దొంగల బారి నుంచి రక్షణ ఉండటంతో సామాన్యులు నుంచి ధనవంతులు సైతం వీటిని ఇష్టపడుతున్నారు. ధర తక్కువ ఉన్న ఈ నగలకు గ్యారంటీతో దొరుకుతున్నాయి. పెళ్లిళ్లకు రెడీమేడ్ సెట్లు అందుబాటులో ఉండటంతో ఇమిటేషన్ జువెల్లరీ అందరినీ ఆకట్టుకుంటోంది. దీంతో భద్రాచలం పట్టణంలో ఇమిటేషన్ జ్యూవెలరీ దుకాణాలతో సామాన్యులు నిరంతరం ఉపాధి పొందుతున్నారు.

'కాసులు' గలగల...



కాసులు పేరు అనే తాతమ్మల కాలం నాటి సంప్రదాయ నగ ఇప్పుడు మహిళల మెడలో గలగలమంటోంది. అలాగే లక్ష్మీకాసుల మాలలు ఇప్పుడు ట్రేండీ, మామిడి పిందెల రూపంలో ఉండే కాసులను కూడా తయారు చేస్తున్నారు. వీటిని మ్యాంగో మాలలని పిలుస్తున్నారు. కనీసం 25 పైసలంత సైజులో ఉండే కాసులతో తయారయ్యే మాల 30 గ్రాముల నుంచి 300 గ్రాముల దాకా బరువు ఉండేవి ధరిస్తున్నారు.

'కంకణం' కట్టుకుంటున్నారు..




మోచేతి అందాన్ని పెంచే గాజులను దానికి ముందుగా బంగారు కంకణం ధరించడం అనేది చాలా పాతకాలం నాటి ఆభరణాల శైలి. ప్రస్తుతం ఈ తరహా ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు. రెండు చేతులకూ గాజులతో పాటు ఒక్కో కంకణం తొడుగుతున్నారు. ఒక్కొక్కటి 30 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు బరువులో ఉంటాయి.

గ్యారంటీ ఇస్తున్నారు



ఇమిటేషన్ నగలు కొంటే గ్యారంటీ ఇస్తున్నారు. బంగారు నగలకు ఎక్కువ డబ్బులు వెచ్చించాలి. ఇమిటేషన్ నగలైతే తక్కువ ధరల్లోనే దొరుకుతున్నాయి. ఫంక్షన్లలో ఇవి ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.

– సుమలత రెడ్డి, భద్రాచలం

ఇక్కడే కొంటున్నాం..



ఇమిటేషన్ నగల షోరూం పెద్ద నగరాల్లో మాదిరిగా భద్రాచలంలో వెలిశాయి. ధరలు కూడా అందుబాటులో ఉంటున్నాయి. పండుగలు పెళ్లిళ్ల సీజన్లో ఇతర పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే కొంటున్నాం.

– శ్రీధీరాల రాజ్యాలక్ష్మి, భద్రాచలం

పాత డిజైన్లనే ఇష్టపడుతున్నారు..



పాతకాలం డిజైన్లను ఇష్టపడుతూ అడిగి మరీ తెప్పించుకుంటున్నారు. శుభకార్యాలకు పాత డిజైన్ల ఆభరణాలు తప్పనిసరిగా ధరిస్తున్నారు. చాలా మంది మహిళలు గిల్ట్ నగలనే ఇష్టపడుతున్నారు.

– మహేష్, వన్‌గ్రామ్ గోల్డ్ షాప్, భద్రాచలం

'బీఆర్‌టీయూనే ప్రత్యామ్నాయం..'


మాట్లాడుతున్న సానికొమ్ము శంకర్‌రెడ్డి

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీలో కార్మికుల సంక్షేమానికి బీఆర్‌టీయూనే ప్రత్యామ్నాయమని యూనియన్ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి అన్నారు. శనివారం సారపాకలో మిత్రపక్షాలైన సీఐటీయూ, ఐఈయూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనియన్‌ల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఐటీసీ పీఎస్‌పీడీలో గతంలో గుర్తింపు కార్మిక సంఘాలుగా పనిచేసిన టీఎన్‌టీయూసీ, ఐఎన్‌టీయూసీలు కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. గతంలో నాలుగు పేపర్ మిషన్లు ఉండగా 1,575 మంది కార్మికులున్నారని, ఇప్పుడు పరిశ్రమ 8 మిషన్లుగా విస్తరించిన కార్మికుల సంఖ్య 1,197కు పడిపోయిందని, దీనికి ముఖ్య కారణం ఈ రెండు యూనియన్‌లే అన్నారు. ఈ నెల 31న జరగనున్న గుర్తింపు కార్మికసంఘ ఎన్నికలలో కార్మికులు బీఆర్‌టీయూ మిత్రపక్షాలను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు షేక్ అజీమ్, వెంకటేశ్వర్లు, సాబీర్, బిట్రా సాయిబాబా, కేసుపాక నర్సింహారావు, మధు, ప్రశాంత్, గద్దల నాగేశ్వరరావు, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

చలో ఐటీడీఏను జయప్రదం చేయాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

దుమ్ముగూడెం: లంబాడీలకు ఎస్టీ హోదా రద్దు చేయాలంటూ ఈ నెల 20న చేపట్టిన చలో ఐటీడీఏ కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోయి నర్సాపురం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు వర్ష నగేష్, వర్ష రమేష్, కణితి భద్రయ్య, తెల్లం సీతయ్య, శంకర్, కుర్సం రవి, మడకం చందు తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

మణుగూరు రూరల్: బీఆర్‌ఎస్ నాయకుడు కర్నె మురళీ సోదరుడు నరహరి శనివారం మృతి చెందారు. ఈ మేరకు పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్ తదితరులు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నర్సింహారావు, ఉప్పుతల రామారావు, పప్పుల ప్రసాద్, పులి శ్రీను, వేర్పుల సురేష్, పప్పుల సామేల్, నేతమల్ల వెంకటయ్య, విష్ణు పాల్గొన్నారు.

వితరణ

బూర్గంపాడు: మండలంలోని సారపాకలోని ఒడియాక్యాంప్ అంగన్‌వాడీ కేంద్రానికి హైదరాబాద్‌కు చెందిన టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పెట్స్‌ను అందజేశారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రానికి టీం సంభవ ఫౌండేషన్ ప్రతినిధులు కార్పెట్స్ అందించి వసతులపై ఆరా తీశారు. రూప్లానాయక్, సీతారామ్, రమాదేవి, జయమ్మ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన


ప్రణీత్ సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

ములకలపల్లి: మండలంలోని జగన్నాథపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి చెందిన ఇనుకుర్తి ప్రణీత్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక పోటీల్లో స్థానం దక్కించుకున్నందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభినందించారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ప్రణీత్‌కు శాలువా కప్పి సన్మానించారు. సేంద్రియ సాగుపై రైతులతో నియోజకవర్గ వ్యాప్తంగా త్వరలో ప్రణీత్ సారథ్యంలో ప్రత్యేక అవగాహనా సదస్సు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. మాజీ సర్పంచ్ కారం సుధీర్, నాయకులు బాల అప్పారావు, గుంట్రు సాయి, సురభి రాజేశ్, కుంజా రవి, వాడే శేష గిరి, రవి గిరి. ప్రసాద్ ఉన్నారు. అదేవిధంగా ప్రణీత్‌ను మాజీ ఎమ్మెల్యే, ట్రైకార్ మాజీ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు అభినందించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేట: అశ్వారావుపేటను మున్సిపాలిటీగా మార్చుతూ ప్రభుత్వం జీఓ జారీ చేసిన సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. తాను కోరిన విధంగా ప్రభుత్వం అశ్వారావుపేటను మున్సిపాలిటీగా గుర్తించిందని, అంతే కాకుండా అటవీశాఖ నుంచి 5 ఎకరాలు సేకరించి సుందరంగా పార్కును కానుకగా ఇస్తామన్నారు. నాయకులు జూపల్లి రమేష్‌బాబు, జూపల్లి ప్రమోద్, సుంకవల్లి వీరభద్రరావు, నండ్రు రమేష్, రాంబాబు పాల్గొన్నారు.

తాగునీటి పాట్లు.!

- వడ్డెర రంగాపురంలో వారం నుంచి నిలిచిన సరఫరా


నిరుపయోగంగా ఉన్న మోటారు


చేతి పంపు వద్ద నీళ్లు పట్టుకుంటున్న గ్రామస్తులు

అశ్వారావుపేటరూరల్: ఓ గిరిజన గ్రామంలో తాగునీటి సరఫరా నిలిచిపోగా, తాగునీటి కోసం గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. మండలంలోని వడ్డెర రంగాపురం గ్రామంలో సుమారు 140 కుటుంబాలు నివాసం ఉండగా, ఈ గ్రామానికి వారం రోజులుగా మిషన్ భగీరథ నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు పాట్లు పడుతున్నారు. మిషన్ భగీరథ పథకం నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోవడంతోపాటు గ్రామంలో ఉన్న రెండు మోటార్లు సైతం మరమ్మతులకు గురయ్యాయి. దీంతో గ్రామస్తులు స్థానికంగా ఉన్న రెండు చేతి పంపులపైనే ఆధారపడాల్సి వస్తోంది. తాగునీటి పథకానికి సంబంధించిన మోటార్లు పాడైపోవడంతో దాహార్తితో అవస్థలు పడుతున్నారు. చేతి పంపుల్లో కూడా సరిపడా నీళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ రమేష్‌ను వివరణ కోరగా సమస్య తన దృష్టికి రాలేదని, తెలుసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం

గుండాల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తించేందుకు కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసి, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు పారదర్శకంగా సర్వేలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు నేరుగా తనకు దరఖాస్తు చేసుకోవాలని, అనర్హులను లబ్ధిదారులగా ఎంపిక చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను లక్షణమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మానుయెల్, సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి, ఏఓ వెంకట రమణ, ఎంపీఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏపీఓ రవితేజ, ఏఈ యూసుఫ్ అలీ, వైద్యాధికారి మనేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె. ఖదీర్, దారా అశోక్, ముత్యమాచారి, వూకె. బుచ్చయ్య, మోకాళ్ల బుచ్చయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాలనే ధ్యేయం..

- ఎమ్మెల్యే ఆదినారాయణ


శంకుస్థాపన చేస్తున్న చేస్తున్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, మెరుగైన ప్రజారంజక పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన పాటుగా నిర్మాణాలు పూర్తయిన పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. గండుగులపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వంటగది, ప్రహరీ, ప్రాథమిక పాఠశాలలో సీసీ రోడ్డు, ప్రహరీ, ఏకలవ్య గురుకులంలో ఉద్యోగుల క్వార్టర్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పలు గ్రామాల్లో డ్రెయినేజీలు, సీసీ రోడ్లు, కల్వర్టులు, ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదులు, ప్రహరీల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించి, పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోడు పట్టాదారులకు కూడా రైతుభరోసాను ఇవ్వనున్నామని, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరులో లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా అత్యంత పారదర్శకంగా ఎంపిక చేస్తామని, ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావులేదన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, డీటీ వాణి, ఎంఈఓ కీసర లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దిశ కమిటీ సభ్యురాలు ఏసుమణి, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, నాయకులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి



మణుగూరు టౌన్: ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు అధికారులు


గుండాల: వాహనదారులకు అవగాహన

మణుగూరు టౌన్: వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్త తప్పనిసరిగా పాటించాలని మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఓసీ–2లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైక్‌పై నడిపే సమయంలో హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ విధిగా ఉండాలని, మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాలు నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్‌కుమార్, ఎస్ఐ మేడ ప్రసాద్, భద్రాచలం ఎంవీఐ వుల్లయ్య, ఎస్‌ఓటూ జీఎం శ్యాంసుందర్, ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు తదితరులు ఉన్నారు.

గుండాల: రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో లో వాహనదారులకు, ప్రజలకు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ.. నిబంధనలు పాటించాలని, వాహనాలకు పత్రాలు ఉండాలన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

బూర్గంపాడు: బూర్గంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 6వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఎంఈఓ యదుసింహరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 171మందికి గాను 140మంది హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్ రవీలాదేవి ఆధ్వర్యంలో ఎనిమిది మంది ఇన్విజిలేటర్లు పరీక్షలను నిర్వహించారు.

ఎన్టీ రామారావుకి ఘన నివాళి


భద్రాచలంటౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్, తదితరులు

భద్రాచలంటౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం దివంగత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్, అజీమ్, దేశప్ప, జగదీష్, నాగేశ్వరరావు, చిట్టిబాబు, రవి ఉన్నారు.

బూర్గంపాడు: సారపాకలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన కూడలిలో అన్నదానం చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, రంగారావు, హరిప్రసాద్, నాగభూషయ్య, మహేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఉన్నారు.

అశ్వారావుపేటరూరల్: స్థానిక రింగ్‌రోడ్ సెంటర్లో నివాళులర్పించిన వారిలో టీడీపీ నాయకులు ఎస్ శ్రీను, టీ నాగేశ్వరరావు, అంకోలు వెంకటేశ్వరరావు, బ్రహ్మేంద్రరావు, పోతురాజు నాని ఉన్నారు.

దమ్మపేట : మండల పరిధిలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, నాగప్రసాద్, వాసం శ్రీను, ఎర్రా వసంతరావు, దొడ్డా భాస్కరరావు, దొడ్డా ప్రసాద్, మడకం రాజేష్ ఉన్నారు.

మణుగూరు రూరల్: మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ పార్లమెంటరీ కార్య నిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి చలపతిరావు, మల్లిడి లోకేష్, పాలవాయి సుధాకర్, కమురున్నీసా బేగం, లాలయ్య, రామారావు, రాజేష్, మల్లయ్య, రామచంద్రయ్య, రాజా, అశోక్, శ్రీను, వెంకటేశ్వర్లు, సుమేష్, సతీష్, బుల్లేశ్వరరావు, అబ్దుల్ నబీ, శ్రీనివాసరావు, భద్రయ్య, చెన్నకేశవ, పూర్ణ, హరి, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

దుమ్ముగూడెం : మండలంలోని ములకపాడు వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ మండల కన్వీనర్ కొమరం దామోదర్‌రావు, కెల్లా వేణు, ప్రసాద్, వీర్రాజు, తాతారావు, నరసింహారావు, భాస్కరా చారి ఉన్నారు.

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఎన్టీఆర్‌కు నివాళులర్పించగా మాజీ జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దారరత్నాకర్, మదార్‌సాబ్, సత్యనారాయణ, సీహెచ్ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, మద్దిరాల పిచ్చయ్య, కిరణ్, రామారావు, పెద్దారపు నాగరాజు, వెంకటేశ్వరరావు, బసవయ్య, హనుమంతరావు ఉన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంతోపాటు, జగన్నాథపురంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి పులిహోర పంపిణీ చేశారు. తేళ్ల చెన్నయ్య, చల్లా వెంకటేశ్వర్లు, సత్యం, కృష్ణ, బిక్కుమళ్ల సుధాకర్, శనగపాటి సుదర్శన్ సీతారాములు, కొండల్‌రావు, వసంత్, శంకర్‌రావు ఉన్నారు.


బూర్గంపాడు: సారపాకలో..


అశ్వారావుపేటరూరల్: రింగ్‌రోడ్డు సెంటర్‌లో..